ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
3
మంగళవారం 19 నవంబరు 2024





మూలవిరాట్‌కు మహన్యాస పూర్వక అభిషేకం చేస్తున్న భక్తులు



కీసరగుట్టపై శివలింగాలకు అభిషేకాలు

రామలింగేశ్వరుడికి భస్మాభిషేకం



అనంతగిరిలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కీసర, నవంబరు18(ఆంధ్రజ్యోతి): అభిషేక ప్రియుడైన శివయ్యకు భస్మాభిషేకం ఘనంగా జరిగింది. కీసరగుట్టలో జరుగుతున్న కార్తీకమాసోత్సవంలో భాగంగా సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామికి భస్మాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యసేవల్లో భాగంగా గర్భాలయంలోని మూలవిరాట్‌కు తెల్లవారుజామున శ్రీ మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పాటే భస్మాభిషేకం నిర్వహించారు. అదే విధంగా కార్తీక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల శివలింగాలకు అభిషేకాలు చేశారు. అనంతరం కార్తీక దీపాలు వెలిగించారు. కాగా రామలింగేశ్వరస్వామిని నగరమేయర్ గద్వాల విజయలక్ష్మి దర్శించుకున్నారు.



అనంతగిరి పద్మనాభస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

అనంతగిరిలో కార్తీక దీపోత్సవం

వికారాబాద్: అనంతగిరి పెద్ద జాతర సందర్భంగా సోమవారం అనంతగిరికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. స్వామివారి దర్శనానికి క్యూలో రెండుగంటల సమయం పట్టగా సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించారు.

చలి పంజా

గజగజ వణుకుతున్న జనం

- రాత్రి వేళల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి జిల్లాలో 12.1 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు



(ఆంధ్రజ్యోతి, వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలో చలి ఉధృతి రోజు రోజుకూ పెరుగుతోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఈ సీజన్‌లో 12.1 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో మూడు రోజులుగా చలిగాలుల తీవ్రత పెరిగి పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వికారాబాద్ జిల్లా మర్పల్లి, రంగారెడ్డిజిల్లా చందన్వెల్లిలో 12.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే వికారాబాద్ జిల్లా మన్నెగూడలో 12.2 డిగ్రీలు, కోట్‌పల్లిలో 12.4, వికారాబాద్‌లో 12.7డిగ్రీల, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెంలో 12.2 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాబాద్‌లలో 12.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలో 13.8 డిగ్రీలు, కుత్బుల్లాపూర్, శామీర్‌పేటలో 14.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో చలి తీవ్రత ఇంకా మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పగటిపూట ఎండలు బాగానే ఉంటున్నప్పటికీ సాయంత్రం తరువాత చలి తీవ్రత పెరుగుతోంది. చలి పంజా విసురుతుండంతో రాత్రి వేళల్లో బయటకు వచ్చేందుకు జనం భయపడుతున్నారు. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ప్రజలు ఆరోగ్యపరమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలిని తట్టుకునేందుకు స్వెటర్‌లు, జర్కిన్లు, మంకీ క్యాప్‌లు ధరిస్తున్నారు. చలి తీవ్రత పెరగడంతో జ్వరం, జలుబు, దగ్గున బారిపడుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

దర్జాగా కబ్జా!

యథేచ్ఛగా ఆలయ భూముల ఆక్రమణ

- వెంకటాపూర్, ఘట్‌కేసర్‌లోని దేవాలయ భూముల్లో రోడ్లు, ఇళ్ల నిర్మాణం
- రూ.కోట్ల విలువైన స్థలాలు అన్యాక్రాంతం
- పట్టించుకోని అధికారులు
- భూములను పరిరక్షించాలి : స్థానికులు



వెంకటాపూర్‌లో దుర్గమాత ఆలయ స్థలంలో ఓ రియల్టర్ వేసిన రోడ్డు

నగరంలో గజం స్థలం లక్షల్లో ధర పలుకుతుండటంతో రియల్టర్ల దృష్టి నగర శివారు ప్రాంతాలపై పడింది. నగరానికి కూత వేటు దూరంలోని ఘట్‌కేసర్ మండలంలోనూ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు దేవాలయాలు.. ప్రభుత్వ భూములు.. ఏదైనా కబ్జాకు కాదు అనర్హం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఓ రియల్టర్ రూ. కోట్ల విలువ చేసే ఆలయ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేసినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

ఘట్‌కేసర్/ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండల పరిధిలోని వెంటాపూర్ గ్రామంలో ఆలయ స్థలం నుంచి ప్రైవేటు వెంచరుకు దర్జాగా రోడ్డు నిర్మాణం చేసుకున్న పట్టించుకునేవారే కరువయ్యారు. వెంకటాపూర్ గ్రామస్తులు 30 ఏళ్ల క్రితం మూసీ నుంచి వచ్చే సాగునీటి కాలువ పక్కన గ్రామదేవత దుర్గామాత ఆలయాన్ని నిర్మించారు. గుడి నిర్మాణం కోసం మొత్తం 1000 గజాల స్థలాన్ని కేటాయించారు. ఆలయ వెనుక భాగంలో 600 గజాలు, ముందు భాగంలో 250 గజాల సెట్ బ్యాక్ వదిలి 150 గజాల్లో ఆలయాన్ని నిర్మించుకున్నారు. బోనాలు, జాతరలు, దుర్గమ్మ పండుగ వచ్చినప్పుడు ఆలయ వెనుకభాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని చదునుచేసి వాహనాల పార్కింగ్, దుకాణాలు ఏర్పాటు చేస్తారు. ఈ క్రమంలో గుడి పక్కన గల మూసీ కాలువకు అవతలి వైపున ఉన్న పట్టా భూములను కొనుగోలు చేసిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపార

మిగతా 6వ పేజీలో...

నోటీసులు జారీ చేశాం



ఘట్‌కేసర్‌లో దేవాలయ భూముల అక్రమించిన వారిపై పలు దఫాలు నోటీసులు జారీ చేశాం, కొందరిపై పోలీసులకు ఫిర్యాదులూ చేశాం. ఆలయ భూముల పరిరక్షణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు మార్లు కూల్చివేతలు చేసినం. పాత ఇళ్లనే కూల్చివేసి తిరిగి నిర్మించుకుంటున్నామని చెబుతున్నారు. అక్రమనిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి చర్యలు చేపడతాం.

- భాగ్యలక్ష్మి
ఈవో గట్టుమైసమ్మ దేవాలయం, ఘట్‌కేసర్

జిల్లాలో నేడు

హనుమాన్ ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠాపన

యాలాల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): యాలాలమండల కేంద్రంలో భక్త అంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్త బృందం ప్రతినిధులు తెలిపారు. నేడు ఉదయం 5.30గంటలకు సుప్రభాతసేవా, 7.30 గంటలకు గ్రామనాభి (బొడ్రాయి) శిల ఊరేగింపు తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేదీన 8గంటల నుంచి ప్రత్యేక పూజలు, శాంతి పారం, గోమాతపూజ, ఆవాహితా దేవతాపూజ, మహా స్నపనం, పర్యాయ హోమాలు, తీర్థ ప్రసాద వితరణ, 21న హోమం, మహాబలి పూజ, పూర్ణాహుతి, 12.40గంటలకు ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమం, నాభిశిల ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధారూరు: మండలంలోని రాంపూర్, గురుదోట్ల, నాగారం, మోమిన్‌కలాన్ గ్రామాల్లో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ధారూరు పీఏసీఎస్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి తెలిపారు. స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ సూచన మేరకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోనినాలుగు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వానికి అండగా నిలబడాలి

- ప్రజాపాలన విజయోత్సవాల్లో స్పీకర్ ప్రసాద్‌కుమార్



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

కొడంగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాల కోసం అహర్నిషలు కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందంతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజా పాలన పథకాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇది రాజకీయ వేదిక కాదని, అధికారిక కార్యక్రమం అయినా నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక కుటుంబం అధికారం, ధన దాహానికి తెలంగాణ ఆగం అయిందన్నారు. నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలు మహాలక్ష్మీ పథకం, రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు అడుగులు పడ్డాయన్నారు. ఈ అడుగులు పరుగుగా మారి రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్, పరిగి ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, రమేష్, వైద్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేశ్వర్‌రెడ్డి, వార్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

ముగిసిన గ్రూప్-3 పరీక్ష



ఎన్కెపల్లి ఆశ్రమ పాఠశాలలో కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

తాండూరులో పరీక్ష రాసిన తల్లి బాబును జోకొట్టిన కానిస్టేబుల్ నర్సమ్మ అభినందించిన సబ్ కలెక్టర్

వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో రెండో రోజూ సోమవారం జరిగిన గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. వికారాబాద్ జిల్లాలో 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా, 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, పేపర్-3 పరీక్షకు 5,557 మంది హాజరు కాగా, 4,639 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో పేపర్-3 పరీక్షకు 54.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వికారాబాద్ ఆర్డీ పరిధిలో 6,981 మంది అభ్యర్థులకు 4,148 మంది హాజరు కాగా, 1806 మంది గైర్హాజరయ్యారు. తాండూరు ఆర్డీ పరిధిలో 3215 మంది అభ్యర్థులకు 1,409 మంది హాజరు కాగా, 1,806 మంది పరీక్షకు హాజరు కాలేదు. వికారాబాద్ పరిధిలో 59.42 శాతం హాజరు నమోదు కాగా, తాండూరు పరిధిలో 43.82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించి పరీక్ష

మిగతా 6వ పేజీలో...

భూములు ఇచ్చే ప్రసక్తే లేదు

అక్రమ కేసులను ఎత్తి వేయాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి ఎదుట
- రోటిబండ తండావాసుల ఆవేదన



రోటిబండతండాలో గిరిజనులతో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

పరిగి/బొంరాస్‌పేట్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : దుద్యాల మండలం, లగచర్లలో ఫార్మా కారిడార్ ఏర్పాటుకు భూసేకరణ కోసం జరిగిన చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అధికారులపై దాడి జరిగిన ఘటనతో జాతీయస్థాయిలో చర్చకు దారి తీసింది. ఈ ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్ స్పందించింది. ఈ మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జె.హుస్సేన్ నాయక్ సోమవారం దుద్యాల మండలం, రోటిబండ తండా, లగచర్ల గ్రామాలను సందర్శించారు. ఘటనకు దారి తీసిన కారణాలు, గిరిజనులపై పోలీసులు ప్రవర్తించిన తీరు, నమోదు చేసిన కేసుల గురించి ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీసుల తీరు, స్థానిక కాంగ్రెస్ నాయకుల బెదిరింపుల గురించి కమిషన్ ఎదుట తమ ఆక్రోశం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఎంతో అవసరమో... మాకు మా భూములు కూడా అంతే అవసరమని వారు తేల్చి చెప్పారు. తరతరాలుగా ఈ భూములను

మిగతా 6వ పేజీలో...

మాకు రక్షణ కల్పించండి



సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి తండాకు వచ్చి బెదిరిస్తున్నరు. తండాకు రావడానికి తిరుపతిరెడ్డి ఎవరు.? అవసరం ఉంటే.. సీఎం రేవంత్‌రెడ్డి రావాలి.. తిరుపతిరెడ్డికి ఏం అధికారం ఉందని పోలీసు సెక్యూరిటీతో వచ్చి భయపెట్టిస్తరు. తరతరాలుగా కష్టాన్ని నమ్ముని జీవిస్తున్నం, ఇప్పుడు భూములు లాక్కుంటే మేమేమి కావాలి. తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోండి. మాకు రక్షణ కల్పించండి..

-మంజు, రోటిబండతండా, దుద్యాల మండలం



పత్తి విక్రయాలకు అన్నదాతలకు తిప్పలు తప్పడంలేదు. పగలూరాత్రి తేడా లేకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాలతో రోడ్డుపై పడిగాపులు కాస్తున్నారు. బషీరాబాద్ మండలంలోని లక్ష్మీనారాయణపూర్-బషీరాబాద్ రోడ్డు మార్గంలోని మారుతి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 9గంటలకు ఈ కేంద్రం వద్ద రోడ్డుపై కిలోమీటరు పొడవునా పత్తి లోడ్‌లతో వాహనాలు బారులు తీరగా 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

- బషీరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి)

రాష్ట్రస్థాయి పోటీల్లో యాలాల విద్యార్థుల ప్రతిభ

యాలాల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి పోటీల్లో యాలాల మండల విద్యార్థులు ప్రతిభను కనబరిచి రాణించారు. ఖమ్మంలో అండర్-14 విభాగంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, డిస్కస్ త్రో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో యాలాల ప్రభుత్వ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వి.శివకుమార్ రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా బాలికల విభాగంలో జి.అర్చన 6వ స్థానం, సి.నందిని 8వ స్థానంలో నిలిచారు. పోటీల్లో గెలుపుపొందిన విద్యార్థులను ఎంఈవో సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఏపీసీ చైర్మన్ రమాదేవి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

త్రిపుర సీజేను కలిసిన రాంపల్లివాసులు

కీసర రూరల్, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): సర్వీసులో అత్యధిక కేసులు పరిష్కరించి, వండర్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన సందర్భంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. అమర్‌నాథ్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో నాగారం మున్సిపాలిటీ రాంపల్లికి చెందిన యువకులు సందీప్‌గౌడ్, హరినాథ్‌గౌడ్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.


న్యాయమూర్తిని సన్మానిస్తున్న రాంపల్లి వాసులు

ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితులకు
న్యాయం చేస్తాం
కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్


ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులతో మాట్లాడుతున్న కేఎల్లార్

మహేశ్వరం నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, భూములు కోల్పోయిన ప్రతీ రైతుకు తగిన న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. సోమవారం జెన్నాయిగూడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడారు. ఫ్యాబ్‌సిటీ కోసం దాదాపు 20 సంవత్సరాల క్రితం అప్పటి ఏపీఐఐసీ ఆధ్వర్యంలో కొందరు రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారని అప్పటి నుంచి పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వాలు ముందుకు రాలేదన్నారు. 2022లో టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక నాయకుల సమక్షంలో ఫ్యాబ్‌సిటీ రైతులకు లేఅవుట్ చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పినా ఆ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూములు కోల్పోయిన ప్రతీ రైతు కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. అదే విధంగా జెన్నాయిగూడ గ్రామానికి గ్రామకంఠం ఏర్పాటు చేసి భూముల క్రయవిక్రయాలు జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాండురాంగారెడ్డి, నర్సింహ, మాదవరెడ్డి, యాదయ్య, భిక్షపతి, శ్రీశైలం, లక్ష్మయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ప్రతిపక్ష నేతల మోకాలడ్డు
జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడితో గిరిజన నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలో పూణే, ముంబై తదితర ప్రాంతాలకు వలసలను ఆపేందుకు ప్రత్యేకంగా అభివృద్ధి పనులు చేపట్టాలని గిరిజన నాయకులు దేశ్యానాయక్, సంతోష్, దేవ్‌సింగ్ తదితరులు కోరారు. సోమవారం లగచర్ల పర్యటనకు వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యుడు జాత్రోతు హుసేన్‌నాయక్‌ను వారు తుంకిమెట్లలో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లుగా ఈ నియోజకవర్గం వెనకబాటుకు గురైందన్నారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకర్గ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు. కావాలనే గిరిజన బిడ్డలను పావులుగా వాడుకొని ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా మంది ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములు ఇచ్చారు. ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కావాలని బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు శంకర్‌నాయక్, రవినాయక్, బాల్యానాయక్, మోత్యానాయక్, దేశ్యానాయక్ తదితరులు ఉన్నారు.

గో సంరక్షణను బాధ్యతగా భావించాలి

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్, నవంబర్ 18(ఆంధ్రజ్యోతి): గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ గ్రామపంచాయతీ మక్తా గ్రామంలో మార్వాడీ కమ్యూనిటీ హాల్‌లో సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన హాయ్ మాతా మందిరం, గోశాల పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో సంరక్షణకు మార్వాడీ సేవా సమాజం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, శామీర్‌పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ నాయకులు సొల్లేటి కరుణాకర్, పోలగౌడ్ మహేష్‌గౌడ్, వికాస్‌గౌడ్, మార్వాడి సేవా సమాజం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా



సర్వే తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఘట్‌కేసర్, నవంబర్ 18(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా సూచించారు. ఆమె సోమవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో సర్వే ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివరాల సేకరణకు ప్రజలను ఒత్తిడి చేయవద్దన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సర్వే వివరాలను వెల్లడించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు ఇళ్ల వద్దకు వచ్చినపుడు వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, నాయకులు మల్లారెడ్డి, బొక్క సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు వారాల్లో హైవే పనులు ప్రారంభం

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న బీజేపీ నేతలు

చేవెళ్ల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు రెండు వారల్లో ప్రారంభమవుతాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల బీజేపీ నాయకులు నగరంలో ఎంపీని కలిసి రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న బైపాస్ రోడ్డులోని శ్మశాన వాటిక వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ రోడ్డు పనులకు సంబంధించి ఎన్‌హెచ్ అధికారులు, కాంట్రాక్టర్‌తో ఇప్పటికే మాట్లాడామన్నారు. రోడ్డు విస్తరణ పూర్తి అయితే చేవెళ్ల ప్రాంత ప్రజలతో పాటు వికారాబాద్ జిల్లా వాసులు సైతం సులభంగా రాకపోకలు కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, బీఎస్ఎన్ఎల్ కమిటీ సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు మల్గారి రమణారెడ్డి, రాందేవ్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

అనాథ పిల్లలను ఆదుకుంటాం



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి) అనాథ పిల్లలను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చెర్కూర్ గ్రామానికి చెందిన నీలం భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 5 వేలు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేశారు. భాగ్యమ్మ ఇద్దరు పిల్లలకు విద్య, ఉపాధికి చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కల్తీ ఆహార నిరోధానికి కమిషన్ ద్వారా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్యగౌడ్, నర్సింహ్మ, శ్రీనివాస్, మైసయ్య, లాలయ్య, అలీ,రాజు, రామరాజు, యాదయ్య, రమేశ్, జంగయ్య, సుభాష్, సతీస్, పాత్లావత్‌సుమన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మున్సిపల్ కమిషనర్‌పై ఫిర్యాదు

అవినీతి, అక్రమాలపై విచారణకు డిమాండ్

తాండూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ సూరజ్ సింగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్, ఏసీబీకి అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు ఆయన సోమవారం మీడియాకు తెలిపారు. మున్సిపాలిటీలో కమిషనర్ అక్రమాలకు అంతు లేకుండా పోయిందన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీ ఎదుట ఉన్న సర్వే నంబర్ 129, 130లలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని, అక్రమ లేఔట్ జరుగుతుందని పేర్కొంటూ ఆగస్టు 17న ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన కమిషనర్‌పై మండిపడ్డారు. నిబంధనకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. సర్వే నంబర్ 129, 130లో ఫిర్యాదు చేసిన అక్రమ లేవుట్ పై , అక్రమంగా నిర్మించిన షెడ్ విషయంలో కమిషనర్ ఎందుకు చర్య తీసుకోలేదో విచారణ చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ ప్రతిఫలాన్ని ఆశిస్తున్న తాండూరు మున్సిపల్ కమిషనర్‌పై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు.



పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ఉపాధ్యాయులు కొరత ఉన్న పాఠశాలలకు కొత్త టీచర్లు రావడంతో పూర్తి స్థాయిలో విద్యాబోధన సాగేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠాలను రివిజన్ చేస్తూ.. అర్థం కాని పాఠ్యాంశాల్లో సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక ప్రణాళిక

- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- పాఠ్యాంశాల రివిజన్‌తో సందేహాలు నివృత్తి
- ఏ, బీ, సీ గ్రూప్‌లుగా విభజించి పరిశీలన
- తప్పులను అధిగమించేందుకు రోజువారీగా పరీక్షల నిర్వహణ



చౌదరిగూడ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పాఠశాలల్లో నవంబరు 1 నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ఇప్పటికే పూర్తి చేసిన సిలబస్‌ను రివిజన్ చేస్తూ వెనుకబడిన వారు అన్ని అంశాలపై పట్టు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కొందుర్గు మండలంలో కొందుర్గు, మూట్పూర్, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో పెద్ద ఎల్కిచర్ల, ఎదిర, ఇంద్రానగర్, లాల్‌పహాడ్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలున్నాయి. ఉమ్మడి మండలంలో మొత్తం 589 మంది విద్యార్థులు 2024-25 సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి మండలంలో మొత్తం 8 ఉన్నత పాఠశాల ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరంలో వచ్చిన ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఈ ఏడాదిలో మంచి ఫలితాలు సాధించాలనే తపనతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ఫలితాలపై ప్రత్యేక కార్యాచరణ

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అదించడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఉదయం 8:30 గంటల నుంచి 9:15 వరకు, సాయంత్రం 4:00 నుంచి 5:00 గంటల వరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. వీటిలో ఏ రోజు ఏ సబ్జెక్టులపై తరగతులు నిర్వహించాలనే విషయంపై స్పష్టమైన టైం టేబుల్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఉదయం ఒక ఉపాధ్యాయుడు, సాయంత్రం మరొకరు వారికి సబ్జెక్టుల వారీగా తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ గ్రూపులగా విభజించి సులువుగా పాఠ్యంశాలు అర్థమయ్యేలా విద్యను బోధిస్తున్నారు.

ఫోన్‌కాల్‌తో విద్యార్థులను నిద్రలేపి..

విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో చేసే తప్పులను గుర్తించేందుకు వారికి అవగాహన కల్పించేందుకు రోజువారీ పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. సబ్జెక్ట్ వారీగా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు చేసిన తప్పులను వ్యక్తిగతంగా వివరించి, పునరావృతం కాకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకు నిత్యం తెల్లవారుజామునే ఫోన్‌కాల్‌తో నిద్రలేపి చదివేలా ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా కూడా సందేశాలను నివృత్తి చేస్తున్నారు.

వ్యక్తిగత శ్రద్ధతో ముందుకు..

తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యాంశ బోధనకే పరిమితమవుతారు. దాంతో విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపే అవకాశం ఉండదు. దీంతో చురుకైన విద్యార్థులు మాత్రమే ముందంజ వేస్తారు. వెనుకబడిన విద్యార్థులు అర్థం చేసుకోలేక ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారి కోసం ప్రత్యేక తరగతులు వరంగా మారాయనడంలో సందేహం లేదు. పిల్లల వ్యక్తిగత సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులు వారికి కేటాయించిన సమయంలో పాఠ్యాంశాల్లోని ముఖ్యాంశాలను చదువు కోవడానికి అవకాశం కల్పిస్తారు. ప్రధానంగా గణితం, ఆంగ్లం, భౌతిక, జీవశాస్త్రాల్లో విద్యార్థులకు ఎక్కువ సందేశాలు వస్తున్నాయని, వాటిని అయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకొంటున్నారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలుపుతున్నారు.

గణితంపై దృష్టి పెట్టా..



గణితంలో నూటికి నూరు మార్కులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ప్రత్యేక తరగతుల్లో ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకుంటున్నా. రేఖీయ సమీకరణాలు, త్రికోణమితి, సిద్ధాంతాలు, శ్రేణులు, బహుపదులకు సంబంధించిన లెక్కలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాను.

-మనోవిఘ్నేష్, విద్యార్థి, జెడ్పీహెచ్ఎస్, చౌదరిగూడ

తికమకపెడుతున్న భౌతిక శాస్త్రం



భౌతిక శాస్త్రంలో కొన్ని కొన్ని పాఠ్యాంశాలు తికమక పెడుతున్నాయి. ప్రత్యేక తరగతుల్లో నాకున్న అన్ని సందేహాలను నివృత్తి చేసుకుంటున్నా. బాగా కష్టపడి పది ఫలితాల్లో మంచి గ్రేడ్ మార్కులు సాధిస్తా. - వైష్ణవి, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, లాల్‌పహాడ్

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం



గణితంలో పలు అధ్యాయాల్లోని కఠినమైన లెక్కలను విద్యార్థులు సులభంగా చేసేలా ప్రత్యేక తరగతుల్లో మెలకువలు నేర్పుతున్నాం. ప్రత్యేక తరగతుల్లో వారు మంచి మార్కులు తెచ్చుకోవడానికి అవకాశం ఉన్న అంశాలపై అవగాహన కల్పిస్తు బోధన చేస్తున్నాం. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

- వాణి, గణితశాస్త్రం ఉపాధ్యాయురాలు, జెడ్పీహెచ్ఎస్, చౌదరిగూడ

బాలికలు మనోధైర్యాన్ని అలవర్చుకోవాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ మంగజగదీశ్

ఇబ్రహీంపట్నం, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): బాలికలు మనోధైర్యాన్ని అలవర్చుకోవాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ బర్ల మంగజగదీష్ అన్నారు. ఇబ్రహీంపట్నం జడ్పీ బాలికల పాఠశాలలో సోమవారం సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ నిర్వహించారు. మంగ మా ట్లాడుతూ ఆకస్మికంగా ఎదురయ్యే సంఘటనలను ఎదుర్కొనేందుకు బా లికలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తె లిపారు. కరాటే తదితర అంశాల్లో శిక్షణ ఇ స్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జె.బాల్‌రాజ్, ప్రిన్సిపల్ లావణ్య, పీటీ సుశీల, కరాటే మాస్టర్ అశోక్ పాల్గొన్నారు.

కేఎల్లార్ ఏకపక్ష నిర్ణయాలతో కాంగ్రెస్ పార్టీకి తీవ్రనష్టం



సమావేశంలో మాట్లాడుతున్న విఠల్‌నాయక్

మహేశ్వరం, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కేఎల్లార్ ఏకపక్ష నిర్ణయాల కారణంగా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలహీనపడుతందని మహేశ్వరం మండల కాంగ్రెస్ సీనియర్ గిరిజన నాయకులు విటల్ నాయక్, కృష్ణానాయక్, పాండునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మహేశ్వరంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మహేశ్వరం మండలానికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కందుకూరు మండలానికి చైర్మన్ పదవిని కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మూడు పర్యాయాలు కందుకూరు మండలానికి చెందిన నాయకులకే కేటాయించారన్నారు. ఈ యేడు చైర్మన్ పదవి గిరిజనులకు రిజర్వుడు కావడంతో మహేశ్వరం మండల గిరిజన నాయకులకే దక్కుతుందనే ఆశపడ్డ వారిని కేఎల్లార్ మోసం చేశారన్నారు. ఇప్పటికైనా చైర్మన్ పదవిని మహేశ్వరం మండలానికి చెందిన నాయకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, బిచ్చునాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్



డాక్టర్ మల్లికార్జున్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

వికారాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుబంధంగా 28 అలైడ్ హెల్త్ సైన్సెస్‌ను కళాశాలలను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ బోర్డు సెక్రటరీ పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు), డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నీషియన్(2 సంవత్సరాలు) ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ బైపీసీ చదివిన విద్యార్థులు అర్హులని, బైపీసీ విద్యార్థులు లేని పక్షంలో ఎంపీసీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపీసీ విద్యార్థులు అందుబాటులో లేకపోతే ఇతర గ్రూపుల ఇంటర్మీడియట్ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల గడువును ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. వివరాలకు కాలేజీ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఎంసీవికారాబాద్.ఓఆర్‌జీలో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు.

విమానంలో సిగరెట్ తాగిన ప్రయాణికుడు

అదుపులోకి తీసుకున్న ఎయిర్‌పోర్టు సిబ్బంది

శంషాబాద్ రూరల్, నవంబరు18(ఆంధ్రజ్యోతి): విమానంలో సిగరెట్ తాగిన ప్రయాణికుడిని శంషాబాద్ ఎయిర్‌పోర్టు సిబ్బంది అదుపులోకి తీ సుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అబుదాబి వి మానం బయల్దేరే ముందు ఓ ప్రయాణికుడు సిగరెట్ తాగాడు. ఇది గమనించి ఎయిర్ హోస్టెస్ పైలట్‌కు చెప్పారు. పైలట్ ఫిర్యాదుతో సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎయిర్‌పోర్టు సిబ్బంది తెలిపారు.



శిలాద్వారానికి పూజలు చేస్తున్న ప్రజలు

ఆలయాల శిలాద్వారాలకు పూజలు

శంకర్‌పల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కొండాకల్ గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి, బీరప్ప స్వామి, కొండపోచమ్మ ఆలయాల గర్భాలయ శిలాద్వార(కడప పూజ) స్థాపన కార్యక్రమం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు, యువకులు పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వివేక్

పరిగి,నవంబరు 18(ఆంధ్రజ్యోతి): డిసెంబరు ఒకటిన జరుగనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని చేన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. సోమవారం పరిగిలో మాలల సింహగర్జనకు సంబంధించి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలల సంఖ్య తక్కువగా ఉందనే ఆలోచనలో అన్ని రాజకీయ పార్టీలు ఉనానయని, పట్టించుకోవడం లేదని విమర్శించారు. జాగో మాలల నినాదంతో మాలలంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బి.వెంకటయ్య, ఆనందం, నాయకులు శివరాజు,లక్ష్మయ్య, శ్రీనివాస్, నర్సింహులు, కోళ్ళ యాదయ్య, లక్ష్మణ్, వీరేశం పాల్గొన్నారు.



పహిల్వాలన్ చెరువలో చేప పిల్లను వదులుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



నర్కుడ చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

షాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండలంలోని షాబాద్ పహిల్వాన్ చెరువు, చందన్‌వెళ్లి చెరువుల్లో చేపపిల్లలను వదిలారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తదితరలున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురువడంతో చెరువులు నిండుకుండల్లా ఉన్నాయన్నారు. దీంతో చేపలు బాగా వృద్ధి చెంది పెంపకందారులకు మంచి లాభాలు వస్తాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్య మండల పరిధిలోని హైతాబాద్‌లో బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య అశోక్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగం, నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, రాహుల్, మత్స్యకారులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్: మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామ సమీపంలోని చెరువులో మత్స్యకార సంఘం నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. నర్కుడ చెరువులో 1.38లక్షలు, గండిపేట చెరువులో 3.13లక్షల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో నిధుల దుర్వినియోగం



గ్రామస్తులతో మాట్లాడుతున్న సెర్ప్ ఏపీఎం సుదర్శన్‌రెడ్డి

యాచారం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకాలతో నిధులు డ్రా చేశారని, మినిట్స్ లేకుండా నిధులు డ్రా చేయడానికి అనుమతి ఇచ్చారని డ్వాక్రా సంఘాల మహిళలతో పాటు గ్రామస్తులు ఎస్‌బీఐ అధికారులను, సెర్ప్, అధికారులను నిలదీశారు. సోమవారం యాచారం ఎస్‌బీఐ అధికారులు, సెర్ప్, అధికారులు ఉమ్మడిగా విచారణ చేపట్టడంతో గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోక వెళ్తే.. మల్కీజ్‌గూడ గ్రామానికి చెందిన బుక్ కీపర్ రాణి గ్రామంలోని ఇందిర, గులాబి, తదితర సంఘాల సభ్యుల తీర్మానంతో పాటు ఫోర్జరీ సంతకాలతో నిధులు డ్రా చేసి వాడుకుందని డ్వాక్రా సంఘాల సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపించారు. ఫోర్జరీ సంతకాలతో నిధులు డ్రా చేసినట్లు గుర్తించి బ్యాంక్ మేనేజర్ ర్యూస్నీరాణి, సెర్ప్ ఏపీఎం సుదర్శన్‌రెడ్డి గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. సాయంత్రం వరకు జరిగిన విచారణలో రూ.3.12లక్షల నిధులు డ్రాచేసినట్లు విచారణలో తేల్చారు. ఆయా సంఘాల సభ్యుల సంతకాలను రాణి ఫోర్జరీ చేసి నిధులు కాజేశారని వారు వెల్లడించారు.

ఉద్రిక్త పరిస్థితుల్లో విచారణ

కాగా, మంగళవారం నుంచి ఒక్కో సంఘ సభ్యులను పిలిచి విచారణ చేస్తామని వారన్నారు. డ్రా చేసిన నిధులను తిరిగి మహిళల ఖాతాల్లో జమ చేసేదాక ఆందోళన విరమించేది లేదని మహిళలు విచారణ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి కాస్త ఉద్రిక్తతగా మారింది. కాగా రాణిపై యాచారం పోలీసులకు ఫిర్యాదు చేశామని బ్యాంక్ మేనేజర్ వెల్లడించారు. నిధులు దుర్వినియోగంపై ప్రశ్నిస్తే పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసి ఆమె వేధింపులకు గురిచేశారని బోడ ముత్యాలు అనే వ్యక్తి అధికారుల దృష్టికి తెచ్చారు. విచారణ చేసి రాణి నుంచి నిధులు రాబట్టాలని పొదుపు సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. కాగా విచారణ సందర్భంగా పరిస్థితి అదుపు తప్పుతుండడంతో యాచారం పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తేవడంతో విచారణ సజావుగా జరిగింది. గ్రామంలో సుమారు రూ.20లక్షల వరకు నిధులు దుర్వినియోగమైనట్లు అనుమానిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

వనరులున్నా ప్రణాళికలేవి?

- జిల్లాలో కాగ్నా, కాక్రవేణి నదుల పరవళ్లు
- వృథాగా పోతున్న 3 టీఎంసీల సాగునీరు
- కర్ణాటకలో ఆనకట్టలు, చెక్‌డ్యాం, ఎత్తిపోతలతో నీటి వినియోగం
- తెలంగాణ అధికారుల చర్యలు శూన్యం


నిండుకుండలా కాక్రవేణి(ఫైల్)

తాండూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాకు కాగ్నా, కాక్రవేణి నదులు తలమానికంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని వనరులు ఇక్కడ ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డితో పాటు పరిగి, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డిలు ప్రాతినిథ్యం వహిస్తున్న వికారాబాద్‌లో ఈ నదీ జలాలను వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు విఫలమవుతున్నారు. సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం ఈ నీటిని వినియోగంలోకి తెచ్చి రైతులకు ప్రయోజనం చేకూరుస్తోంది. అక్కడి ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు రూపొందించి ఆనకట్టలు, చెక్‌డ్యామ్‌లు, ఎత్తిపోతల పథకాలతో పాటు చిన్నచిన్న ప్రాజెక్టులను నిర్మించి నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేశారు. అదే కాగ్నానది కర్ణాటక రాష్ట్రం నుంచి తాండూరు మీదుగా ప్రవహిస్తున్నా ఇక్కడ మాత్రం నీరు వృథాగా ప్రవహిస్తోంది. ఈ జలాలను వ్యవసాయానికి ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు.

కాగ్నా నది

కాగ్నానది అనంతగిరి కొండల్లో (వికారాబాద్) పట్టింది. 60 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుండగా అందులో తాండూరు సబ్‌డివిజన్ పరిధిలో దాదాపు 48కిలో మీటర్ల మేర కాగ్నా నది ప్రవహిస్తోంది. దీని ఉపనది పేరు బీమానది. కలబుర్గి జిల్లా వాడీ సమీపంలో భీమాలో కలుస్తుంది. తెలంగాణ, కర్ణాటక మీదుగా పశ్చిమ దిశలో ప్రవహిస్తుంది. తాండూరు పరిధిలో నారాయణపూర్, గోనూర్, వీరశెట్టిపల్లి, ఖాంజాపూర్, తాండూరు పట్టణం, పాత తాండూరు, రసూల్‌పూర్, యాలాల మండలం కోకట్, అగ్గనూరు, బెన్నూరు, పెద్దేముల్ మండలం కందనెల్లి, బుద్దారం, ఇందూర్ గ్రామాల మీదుగా ఈ నది ప్రవహిస్తోంది. తాండూరు పట్టణం పాత తాండూరు సమీపంలో చెక్‌డ్యాం నిర్మించారేగానీ నీటిని నిల్వ చేయడంలేదు.

కాక్రవేణి


కాక్రవేణి నది యాలాల మండలంలో ఎనిమిది గ్రామాల సరిహద్దు గుండా ప్రవహిస్తోంది. నాగసమందర్, విశ్వనాథ్‌పూర్, యాలాల, సంగెం కుర్దు, బెన్నూర్, కోకట్, లక్ష్మీనారాయణపూర్, అగ్గనూర్ గ్రామీల మీదుగా నది ప్రవహిస్తోంది. ఈ నది ఆధారితంగా శివసాగర్ ప్రాజెక్టు నిర్మించినా నిధులు కేటాయించకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు.

ఎత్తిపోతలకు ప్రాధాన్యత కల్పించాలి

ఎత్తిపోతల పథకాలను ఈనదుల అనుసంధానంగా నిర్మిస్తే తాండూరు నియోజకవర్గంతో పాటు కొడంగల్, పరిగి ప్రాంతాల రైతులకూ ఉపయోగకంగా ఉంటుంది. మూడు నియోకవర్గాల రైతులకు మేలు జరుగుతుంది. చిన్న తరహా ప్రాజెక్టుల కింద ఎత్తిపోతలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తే కర్ణాటక మాదిరిగా ఇక్కడి రైతులు నదీ జలాల ఆధారిత పంటలను సాగు చేసుకుంటారు. యాలాల మండలం బెన్నూర్ నదీ ప్రవాహక ప్రాంతం గుండా కొన్నేళ్ల కిందట సంగాయిపల్లి ఎత్తిపోతల పథకం పేరిట నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి వదిలేశారు. చెక్‌డ్యామ్‌ల ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి.


కాగ్నా నీరు కర్ణాటకకు తరలకుండా నిర్మించిన చెక్‌డ్యాం

నీటి వృథాను అరికట్టేందుకు ప్రణాళికలు



జిల్లాలో ఎక్కడాలేని విధంగా తాండూరు నియోజకవర్గం మీదుగా కాగ్నా, కక్రవేణి నదులు ప్రవహిస్తున్నాయి. ఈ నదుల నీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని గుర్తించి ఇక్కడ రైతులకు ఉపయోగపడేలా, సాగుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. ఎన్ని నిధులైనా కేటాయిస్తామన్నారు. పూర్తిస్థాయి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో సాగునీటి పారుదలశాఖ సర్వే చేస్తోంది. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. మరో 15 రోజుల్లో నివేదిక వస్తుంది. నివేదికల ప్రభుత్వానికి అందజేసి నిధులు రాబట్టేలా చర్యలు తీసుకుంటాం.

- మనోహర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే

క్రైం కార్నర్

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

తాండూరు రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన తాండూరు మండలంలోని కరన్‌కోట్ గ్రామంలో చోటుచేసుకుంది. కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జోగు హుస్సేనప్ప(53) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం కొత్తమల్లి రంగారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కూలిపనికి వెళ్లాడు. మధ్యాహ్నం 2గంటలకు హుస్సేనప్ప టేకుచెట్టు ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తల వెనుకభాగంలో తీవ్రగాయాలయ్యాయి. దీంతో హుస్సేనప్పను వెంటనే ఆటోలో తాండూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తమ్ముడు జోగు దస్తప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

కొడంగల్ రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన కొడంగల్ మండల పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బొక్క వెంకటమ్మ కుమారుడు బొక్క సురేష్(17) అతడి స్నేహితులు అలీ, మహేందర్‌లతో కలిసి కొడంగల్‌లో జరిగిన సదర్ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఉత్సవాలు ముగిసిన తరువాత బైక్‌పై ముగ్గురూ స్వంత గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో చిన్ననందిగామ గేటు సమీపంలో లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన సురేష్‌ను హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మన్నెగూడ వద్ద మృతిచెందాడు. అలీ, మహేందర్‌లకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదారాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై మృతుడు బొక్క సురేష్ తల్లి బొక్క వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చలికి తట్టుకోలేక గుర్తు తెలియని వ్యక్తి..


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

వికారాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): చలికి తట్టుకోలేక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణంలోని వేంకటేశ్వర కాలనీ కమాన్ సమీపంలో ఓ బేకరి మెట్లపై గుర్తుతెలయిన వ్యక్తి రాత్రి నుంచి చలిలో రాత్రంతా కూర్చొని అక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, ఒంటిపై బూడిదరంగు ప్యాంటు, తెల్లచొక్కా కుడి చేతికి ఎర్రదారం ఉందని తెలిపారు. సంబంధీకులు వికారాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సెల్ నెంబర్ 8712670030కు కాల్ చేయాలని తెలిపారు.

నిల్వ చేసిన పత్తికి నిప్పు

మర్పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన పత్తికి నిప్పంటించారు. వివరాల్లోకి వెళ్తే.. పెద్దాపూర్ గ్రామానికి చెందిన దేవ్‌కుమార్ అనే రైతు మర్పల్లి మండల కేంద్రంలోని సర్వే నెం.201, 202లో 15ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అట్టి భూమిలో మూడెకరాల 20గుంటల వరకు దాదాపు రూ.లక్ష పెట్టుబడితో పత్తి పంటను సాగుచేశాడు. మూడు రోజులుగా కూలీలతో పత్తినితీసి పొలం దగ్గర ఉన్న గదిలో 30క్వింటాళ్ల వరకు నిల్వచేశాడు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పత్తికి నిప్పంటించారు. గదిలో నుంచి మంటలు రావడంతో గమనించిన స్థానికులు రైతుకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి చూడగా నిల్వ చేసిన పత్తి పూర్తిగా దగ్ధమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. చేతికి వచ్చిన పంట దగ్ధం కావడంతో రూ.3లక్షలు ఆస్తినష్టం జరిగిందని రైతు వాపోయాడు.

భూములు ఇచ్చే ప్రసక్తే లేదు

(3వ పేజీ తరువాయి)

నమ్ముకుని జీవిస్తున్నాం.. ఈ భూములుపోతే మేమేమి కావాలి.. భూములకు భూములు ఇచ్చినా కంపెనీలకు తమ భూములు ఇచ్చేది లేదంటూ వారు స్పష్టం చేశారు. లగచర్ల ఘటనలో దాడుల గురించి మాకు తెలియదు, కలెక్టర్ ఎవరో మాకు తెలియదు. జరిగిన ఘటనతో మాకేం సంబంధం లేదు, ఫార్మా కోసం మాభూములు ఇవ్వమని మాత్రం చెప్పామంటూ వారు కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. లగచర్లలో అధికారులపై దాడి జరిగిన రోజు అర్ధరాత్రి కరెంట్ సరఫరా నిలిపివేసింంద్రు, సెల్‌ఫోన్లు కలవకుండా సిగ్నల్స్ నిలిపింంద్రు. పోలీసులు ఇళ్లపై లాఠీలతో తెడబండింంద్రు. ఆడ, మగ అని తేడాలేకుండా కొట్టింంద్రు. యువతులపై చెప్పులేని విధంగా చేయివేసింంద్రు. నిలదీస్తే లాఠీలతో ఇష్టారీతిన కొట్టారంటూ రోటిబండ తండా, లగచర్ల మహిళలు కమిషన్ సభ్యుడి ఎదుట బోరున విలపించారు. ఏం పాపం ఎరుగని వారిని జైలుకు పంపింంద్రు. మా భూముల దగ్గరకు రావడానికి మీరెవరని అడిగితే బెదిరిస్తుంంద్రు. కొందరు నాయకులు, పోలీసులు, అధికారులు వచ్చి ఇంకా బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఘటన జరిగిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి తండాకు వచ్చి బెదిరిస్తుండు.. తండాకు రావడానికి తిరుపతిరెడ్డి ఎవరు..? తిరుపతిరెడ్డికి ఏం అధికారం ఉందని పోలీసు సెక్యూరిటీతో వచ్చి భయపెట్టిస్తడు. భూములు లాక్కుంటే మేమేమి కావాలని కమిషన్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని వారు కమిషన్‌ను కోరారు. జైల్లో ఉన్న తమ వారిని వెంటనే విడిపించి, పెట్టిన కేసును ఎత్తి వేయాలని వారు విజ్ఞప్తి చేశారు..

'అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారు'

తన భర్తపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారని లగచర్ల గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్ భార్య అఖిల లగచర్ల గ్రామానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఎదుట కన్నీటి పర్యంతమైంది.లగచర్లలో గొడవ జరిగినప్పుడు తన భర్త రాఘవేందర్ గ్రామంలోనే లేడని పంచాయితీ కార్యదర్శిగా తాను పనిచేస్తున్న దౌల్తాబాద్ మండలానికి వెళ్లారని, గ్రామంలో కక్షపూరితంగా ఆయనపై కేసు పెట్టి జైలుకు పంపారని, ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారని తెలిపింది.

'బీఆర్‌ఎస్ పేయిడ్ బ్యాచ్ అని తిడుతుంంద్రు'

కొందరు నాయకులు తండాకు వచ్చి బెదిరిస్తున్నారని రోటిబండ తండాకు చెందిన పూజ వాపోయింది. ఏం పాపం ఎరుగని వారిని జైలుకు పంపారని, తమను బీఆర్‌ఎస్ పెయిడ్ బ్యాచ్ అని తిడుతుంంద్రు అని కమిషన్ సభ్యుడితో తెలిపింది. కష్టాన్ని భూములను నమ్ముకుని బతుకీడుస్తుంటే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని రాత్రిపూట పోలీసులు వచ్చిన భయపెడుతున్నారని చెప్పింది.

అర్ధరాత్రి వచ్చి పశువుల్లా ప్రవర్తించింంద్రు

లగచర్లలో ఘటన జరిగిన రోజున అర్ధరాత్రి కరెంట్ సరఫరా నిలిపివేసింంద్రు, సెల్‌ఫోన్లు కలువకుండా సిగ్నల్స్ నిలిపి వేసింంద్రు అంటూ రోటిబండతండాకు చెందిన జ్యోతి వాపోయింది. పోలీసులు ఆడ, మగ అని తేడా లేకుండా చావబాదారని, ఏం పాపం ఎరుగనివారిని జైలుకు పంపారని కమిషన్ సభ్యుడికి తెలిపింది.

ఇంకా వీడని భయం

బిక్కుబిక్కుమంటూ లగచర్ల, రోటిబండతండా

బొంరాస్‌పేట్/పరిగి: దుద్యాల మండలం లగచర్ల, పరిసర గిరిజన తండాల్లోని రైతులు, ప్రజలు ఇంకా భయం నీడనుంచి తేరుకోలేదు. అధికారులపై దాడికి పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు ఈ ఉదంతంలో మరో 24 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించిన విషయం తెలిసిందే. లగచర్ల, రోటిబండ తండాలో వారం రోజులుగా కూడా పోలీసు పికెటింగ్ కొనసాగుతోంది. అధికారులపై దాడి ఘటనతో లగచర్ల గ్రామస్తులు, రోటిబండా తండావాసులు తమ ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లి పోవడంతో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఎవరితో మాట్లాడితే ఏ ఇబ్బంది వస్తుందోనంటూ భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఈ ఘటన జరిగి వారం రోజులు గడిచినా ఇంకా లగచర్ల, రోటిబండ తండా నిర్మానుష్య పరిస్థితులే కనిపిస్తున్నాయి. సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ పర్యటించిన సమయంలో కూడా లగచర్ల, రోటిబండ తండాలో ప్రజలు ఎక్కువగా లేరు. తాము ఎదుర్కొంటున్న భయాన్ని పోగొట్టి, తమ వారిని జైలు నుంచి విడిపించాలని కమిషన్ సభ్యుడి ఎదుట వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఆక్రోశంతో విలపించారు. తమకు రక్షణ కల్పించి, ఎప్పటి మాదిరిగా వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.


లగచర్ల చౌరస్తా పోలీసులు బందోబస్తు ఇలా...

కొనసాగుతున్న కులగణన సర్వే

దోమ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే కొనసాగుతోంది. మండలంలోని పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన సర్వేలో మాజీ ఎంపీపీ అనసూయ కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్‌లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

బషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుం సర్వే బషీరాబాద్ మండలంలో 55శాతం పూర్తయిందని ఎంపీడీవో విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 13,187 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. కొంత మంది వివరాలు చెప్పేందుకు నిరాకరిస్తున్న సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సర్వేకు సహకరించాలన్నారు.

తాండూరు రూరల్: మండలంలో కులగణన సర్వే 60శాతం పూర్తయినట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో 8,078 కుటుంబాలను సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వారం రోజుల్లో 6,655 కుటుంబాల సర్వే పూర్తి చేస్తామన్నారు.

అధ్యాపకులను నియమించాలి

పూడూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేజీబీవీ కళాశాలలో వెంటనే అధ్యాపకులను నియమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి సతీష్ డిమాండ్ చేశారు. వారు సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆరు నెలలుగా లెక్చరర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఖాళీపోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేదంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

వలసలు ఆపాలనే అభివృద్ధి పనులు

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడితో గిరిజన నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలో పూణే, ముంబాయికి వలసలు ఆపేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గిరిజన నాయకులు దేశ్యానాయక్, సంతోష్, దేవ్‌సింగ్ తదితరులు అన్నారు. సోమవారం లగచర్ల పర్యటనకు వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యుడు జాత్రోతు హుసేన్‌నాయక్‌ను వారు తుంకిమెట్లలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా కొడంగల్ నియోజకవర్గం వెనకబాటుకు గురైందన్నారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకర్గ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు. కావాలనే గిరిజన బిడ్డలను పావులుగా వాడుకొని ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా మంది ఇండస్ట్రీయల్ కారిడార్‌కు భూములు ఇచ్చారు. ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కావాలని బీఆర్‌ఎస్ డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు శంకర్‌నాయక్, రవి నాయక్, బాల్యానాయక్, మోత్యానాయక్, దేశ్యానాయక్ ఉన్నారు.

భారీ పోలీసు బందోబస్తు

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాత్రోత్ హుస్సేన్ నాయక్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీలు కరుణాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సీఐలు, ఎస్‌ఐలు పోలీసు సిబ్బందితో తుంకిమెట్ల చౌరస్తాతో పాటు బాపల్లి తండా, లగచర్ల గేట్, బోరబండ తండా, లగచర్లలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

సంక్షిప్తంగా..

పెద్ద చెరువులో మొసలి కలకలం

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మొసలి సంచరిస్తుండగా గమనించిన స్థానికులు సోమవారం అధికారులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్థులు ఎవరూ అటుగా వెళ్లరాదని, అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఫారెస్టు సెక్షన్ అధికారి ఫారూక్ అలీసూచించారు.

నల్లపోచమ్మ నాటక ప్రదర్శన

వికారాబాద్: ద్యాచారంలో ఆదివారం రాత్రి శ్రీ నల్లపోచమ్మ నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నియోజకవర్గ కోఆర్డినేటర్, దిశా కమిటీ సభ్యుడు వడ్లనందు కళాకారులకు ఆర్థికసాయం చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

మేడ్చల్ టౌన్: మేడ్చల్ 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10:30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

తాండూరు రూరల్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి శరణప్ప తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరణప్ప ఎమ్మెల్యేకు ఎస్‌ఐ డిస్పెన్సరీపై చర్చించారు. అదేవిధంగా సీసీఐలో రిటైర్ అయిన కార్మికుల, భర్తని పోగొట్టుకున్న మహిళా కార్మికుల డెత్ బెనిఫిట్స్, గ్రాజివిటీపై ఎమ్మెల్యేకు శరణప్ప వివరించారు.

బీజేపీ ఎంపీలను అడ్డుకోవడం తగదు

బొంరాస్‌పేట్: లగచర్ల భూ బాధితులను పరామర్శించేందుకు వస్తున్న బీజేపీ ఎంపీలు డీకే.అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సోమవారం మొయినాబాద్‌లో పోలీసులు అడ్డుకోవడంపై బొంరాస్‌పేట్ మండల బీజేపీ నాయకులు ఖండించారు. ఇందుకు నిరసిస్తూ సోమవారం సాయంత్రం తుంకిమెట్ల దగ్గర హైవేపై ధర్నా నిర్వహించడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహులులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం సరైంది కాదన్నారు. బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేస్తే భయపడేది లేదన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మోమిన్‌పేట్: హైదరాబాద్ మదీనగూడకు చెందిన అమెరికన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మోమిన్‌పేట్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు ఓబులేసు గ్రామంలో 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన

దోమ: మండలంలోని అయినాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బాబుచంద్, మేగ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

దోమ: మండల కేంద్రంలోని రెండో వార్డులో వీధి కుక్కల దాడిలో ఆదివారం ఓ వానరం గాయపడింది. గాయపడిన వానరాన్ని గమనించిన కాలనీవాసులు రెండు రోజులుగా నీరు, ఆహారం అందించినప్పటికీ సోమవారం మృతి చెందింది. దీంతో చలించిపోయిన కాలనీవాసులు బొక్క శ్రీనివాస్, చాకలి దస్తయ్య, మల్లేశ్‌యాదవ్, జగన్, అంజి వానరానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటారు.

శివాలయాల్లో కార్తీక శోభ


బషీరాబాద్: నవాంద్గీ సంగమేశ్వరాలయ ప్రాంగణంలో 1001 దీపాలు వెలిగించిన మహిళలు


ఘట్‌కేసర్ రూరకల్: ఎదులాబాద్‌లోని శివాలయంలో బిల్వార్చనలో పాల్గొన్న భక్తులు


ధారూరు: ధారూరు వీరభద్రేశ్వర ఆలయంలో కార్తీక ప్రమిదలను వెలిగిస్తున్న మహిళలు

బషీరాబాద్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని నవాంద్గీ సంగమేశ్వరాలయంలో 1001 దీపోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూజారి మహంతయ్య నేతృత్వంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, వీరన్న, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, కొర్రెముల, ప్రతాప్ సింగారం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి బిల్వపత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం దీక్షలు విరమించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అమర్, నవీన్, నర్సింహా, పెంటాజీ, ఆలయ పూజారి కుమార్‌శర్మ పాల్గొన్నారు.

దర్జాగా కబ్జా!

(3వ పేజీ తరువాయి)

సంస్థ నిర్వాహకుల కన్ను ఆలయభూమిపై పడింది. ఇంకేముంది ఇరిగేషన్‌శాఖ నుంచి ఎలాంటి ఎన్‌వోసీ లేకుండానే నారాయణరావు(మూసీ పంట కాలువ)పై కల్వర్టు నిర్మించారు. ప్రధానంగా కాలువలపై కల్వర్టులు, వంతెనలు నిర్మాణం చేయాలంటే ఇరిగేషన్‌శాఖ అనుమతితోనే చేపట్టాలి. కానీ ఇక్కడ నిబంధనలన్నీ తుంగలో ఇష్టానుసారంగా కల్వర్టు నిర్మించారు. దుర్గామాత ఆలయం వెనుకభాగంలో ఉన్న ఖాళీస్థలాన్ని దాదాపు 300 చదరపు గజాలకు పైగా ఆక్రమించి రోడ్డు నిర్మించారు. గ్రామానికి వచ్చే రోడ్డుకు అనుసంధానం చేశారు. ఆలయానికి చెందిన భూమి నుంచి నిర్మించిన రోడ్డునే వెంచర్ ప్రధానరోడ్డుగా చూపించడం విశేషం. సదరు రియల్‌ఎస్టేట్ వ్యాపారసంస్థ గతంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పెంచిన మొక్కలను పూర్తిగా తొలగించి రోడ్డు నిర్మించారు. రూ.కోటి విలువ చేసే ఆలయ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు నిర్మించినా ఆయాశాఖల అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఘట్‌కేసర్‌లోనూ ఆలయ భూములు..

ఘట్‌కేసర్‌లోని దాదాపు రెండు వందలకు ఎకరాలకు పైగా ఉన్న వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములన్నీ యథేచ్ఛగా ఆక్రమించి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఆక్రమణల వెనుక కీలకపాత్ర పోషిస్తుండటంతో అడిగేవారే కరువయ్యారు. ఆలయ భూమిలో నిర్మాణాలకు వెనువెంటనే ఇంటి నెంబర్లు, కేటాయించడంతోపాటు రోడ్లు, తాగునీటి సౌకర్యంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుండటంతో కబ్జాల వ్యవహారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. ప్రధానంగా ఘట్‌కేసర్‌లోని దేవాలయ భూమి పూర్తిగా అన్యాక్రాంతమైనా అధికారులు మాత్రం ఒకటిరెండు సార్లు చర్యలకు శ్రీకారం చుట్టి వదిలేశారు. గతంలో బాలాజీనగర్‌లోని ఆలయ భూముల్లో బోర్డులు ఏర్పాటు చేసినా అనంతరం కనీస చర్యలు చేపట్టకపోవడంతో ఆ బోర్డులన్నీ మాయమయ్యాయి. ఇలా కోట్ల రూపాయల విలువైన దేవాలయ భూములన్నీ కబ్జాకు గురైనా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ విషయంలో పలు పార్టీలకు చెందిన పలువురు నాయకుల అండదండలతోనే ఆక్రమణలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో దేవాలయ భూముల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడమే గానీ, పనులు చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆలయ భూమిలోంచి రోడ్డు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు ఘట్‌కేసర్‌లో మిగిలిన ఆలయాల భూములను పరిరక్షించాలని కోరుతున్నారు.

ఆలయ స్థలాన్ని కాపాడుతాం

వెంకటాపూర్ దుర్గమాత దేవాలయం స్థలం కబ్జా విషయం తెలిసింది. పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేపట్టి ఆ భూమిని కాపాడుతాం. పోచారం మున్సిపల్ పరిధిలో కబ్జాలు చేపడితే చర్యలు తప్పవు.

- బోయపల్లి కొండల్‌రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

యాలాల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జుంటుపల్లిలో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

తాండూరు రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16, 18వ తేదీల్లో మెదక్‌లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన అండర్-14 విభాగం వాలీబాల్ పోటీల్లోతాండూరులోని వేదిక్ విశిష్ట స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం.రిత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరిచగా అతడి జట్టు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయిలో రెండో బహుమతి సాధించింది.

ఫార్మా పేరుతో గిరిజనులపై ఆరాచకం

కులకచర్ల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఫార్మాపేరుతో లగచర్ల రైతుల పట్ల అరాచకం చేస్తోందని, రైతులకు న్యాయం చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గిరిజన రైతులను సోమవారం కలిసేందుకు వెళ్తున్న ఆయనతో పాటు సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రాథోడ్, ప్రకాశ్‌నాయక్, గణేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ముగిసిన గ్రూప్-3 పరీక్ష

(3వ పేజీ తరువాయి)

కొనసాగుతున్న తీరును పరిశీలించారు. మేడ్చల్ జిల్లాలోని 115 పరీక్ష కేంద్రాల్లో 65, 361 మంది అభ్యర్థులకు గాను 33 శాతం మంది మాత్రమే హాజరై పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు.

బాబును లాలిస్తూ.. విధులు నిర్వహిస్తూ..

తాండూరు: పరీక్షా కేంద్రం వద్ద విధులకు వచ్చిన మహిళా కానిస్టేబుల్ మాతృత్వాన్ని చాటింది. తల్లి పరీక్ష రాయడానికి వెళ్లగా బాలుడికి ఈ కానిస్టేబుల్ జోకొట్టింది. ఈ దృశ్యాన్ని చూసిన తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మహిళా కానిస్టేబుల్‌ను అభినందించారు. వివరాల్లోకి వెళ్తే.. తాండూరు సింధూ జూనియర్ కళాశాల సెంటర్‌కు హైదరాబాద్ నగరం శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన కృష్ణవేణి బిడ్డను తీసుకొని వచ్చింది. పరీక్ష సెంటర్‌లోకి బిడ్డను అనుమతి ఇవ్వలేదు. ఈపరిస్థితుల్లో ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితిలో అక్కడే కృష్ణవేణి నిలిచింది. గమనించిన కానిస్టేబుల్ నర్సమ్మ ఆ బాబుని అక్కున చేర్చుకొని తల్లిని పరీక్ష రాసేందుకు పంపించింది. రెండున్నర గంటలసేపు విధులు నిర్వహిస్తునే నర్సమ్మ బాబును ఆడించింది. అక్కడున్న తోటి కానిస్టేబుళ్లు ఆమెను అభినందిస్తూ విధుల్లో కొంత సహాయ సహకారాలు అందించారు. నర్సమ్మకు కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపింది.

పూడూరు/ఘట్‌కేసర్ రూరల్/మేడ్చల్‌టౌన్: పూడూరు మండలంలోని ఎన్కెపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సందర్శించారు. కేంద్రంలో పరీక్షల నిర్వహణ గదులను, వైద్యం, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. ఆయన వెంట అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి ఉన్నారు. రెండు రోజులుగా జరిగిన గ్రూప్-3 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఘట్‌కేసర్ మండలంలో 14పరీక్ష కేంద్రాల్లో 9,291మంది అభ్యర్థులకు గానూ సోమవారం 5,178 మంది అభ్యర్థులు పరీక్షలు రాయగా 4113మంది గైర్హాజరయ్యారు. మేడ్చల్ ప్రాంతంలో గ్రూప్-3 పరీక్షలకు అభ్యర్థులు పెద్ద ఎత్తున గైర్హాజరయ్యారు. 21సెంటర్లలో 11,404 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా కేవలం 2,868మంది అభ్యర్థులు హాజరయ్యారు. దీంతో 74.85 మంది గైర్హాజరు కాగా 25.15 శాతం మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు.